లెటర్ సిరీస్-1

లెటర్ సిరీస్‌పై పట్టు సాధించాలంటే..

- A నుంచి Z వరకు; Z నుంచి A వరకు వేగంగా చదవగలగాలి.
- A నుంచి Z వరకు వాటి స్థాన విలువలు (A–1, B–2, C–3, ... Y–25, Z–26) తెలిసి ఉండాలి.
- Z నుంచి A వరకు రివర్స్ ఆర్డర్‌లో వాటి స్థాన విలువలు (Z–1, Y–2, X–3, ... B–25, A–26) తెలిసి ఉండాలి.
- A నుంచి Z వరకు రివర్స్ పొజిషన్ లెటర్స్ (అంటే A కు Z, B కు Y.....) తెలిసి ఉండాలి.
- వీటితో పాటు నంబర్ సిరీస్‌పై సంపూర్ణ అవగాహన ఉండాలి.

పై అంశాలను చక్కగా ప్రాక్టీస్ చేస్తే లెటర్ సిరీస్ త్వరగా చేయగలుగుతాం.

ముందుగా A నుంచి Z వరకు స్థాన విలువలను పరిశీలిద్దాం. ఈ స్థాన విలువలను బట్టీపట్టడం ద్వారా పెద్ద ప్రయోజనం ఉండదు. త్వరగా మర్చిపోయే అవకాశం ఉంది. అలా కాకుండా కింద ఇచ్చిన పదాన్ని దాని స్థాన విలువలను గుర్తుంచుకోవాలి.

A	E	J	O	T	Y
1	5	10	15	20	25

పై పదాన్ని వాటి స్థాన విలువలను గుర్తుంచు కుంటే వీటి తర్వాత అక్షరాల స్థాన విలువలను వీటి ఆధారంగా గుర్తుంచుకోవచ్చు. మిగతా అక్ష రాలకు కూడా ఎవరికి వారు తమకు గుర్తుండే రీతిలో సొంతంగా కోడ్‌లు తయారు చేసుకుంటే అవి చాలా సులువుగా గుర్తుంటాయి.

ఉదాహరణకు ''బృందావన కాలని 7/G'' అనే సినిమా పేరు తెలియని వారు ఉండరు. ఈ సినిమా పేరు తెలిస్తే G స్థాన విలువ 7 అని గుర్తుంటుంది. అలాగే ఇటీవల క్రికెట్‌లో బాగా పాపులర్ అయిన ట్వంటీ–ట్వంటీని ఎవరూ మర్చిపోలేరు. దీన్ని T-ట్వంటీ అని గుర్తుంచు కుంటే T స్థాన విలువ 20 అని తెలుస్తుంది. ఇలా మిగతా అక్షరాలకు కూడా సొంతంగా కోడ్‌లు గుర్తుంచుకొని సాధన చేయాలి.

రివర్స్ ఆర్డర్‌లో అంటే Z నుంచి A వరకు స్థాన విలువలు గుర్తుంచుకోవాలంటే, వీటి కోసం పెద్దగా కష్టపడనవసరం లేదు. ఒక సులు వైన చిట్కా ద్వారా వీటిని గుర్తుంచుకోవచ్చు. కాని ముందుగా మనకు A నుంచి Z వరకు స్థాన విలువలు తెలిసి ఉండాలి.

ఏదైనా అక్షరం రివర్స్ ఆర్డర్‌లో స్థాన విలు వ కావాలంటే 27 నుంచి మనకు కావాల్సిన అక్ష రం స్థాన విలువను తీసివేయాలి.

ఉదాహరణకు రివర్స్ ఆర్డర్‌లో 'L' స్థాన విలువ కావాలంటే 27 నుంచి L స్థాన విలువను తీసివేయాలి. 27–12 = 15. కాబట్టి 15 అనేది L రివర్స్ ఆర్డర్‌లో స్థాన విలువ అవుతుంది.

రివర్స్ ఆర్డర్‌లో

Q స్థాన విలువ = 27 – 17 = 10

T స్థాన విలువ = 27 – 20 = 7

వీటితో పాటు అక్షరాల రివర్స్ పొజిషన్ లెటర్స్ తెలిసి ఉండాలి. దీనికి ముందుగా అక్షరం రివర్స్ పొజిషన్ నంబర్ తెలుసుకొని, ఆ స్థాన విలువ గల అక్షరాన్ని కనుక్కోవాలి. ఇదే ఆ అక్షరం రివర్స్ పొజిషన్ లెటర్ అవుతుంది.

ఉదాహరణకు 'R' రివర్స్ పొజిషన్ లెటర్ కావాలంటే R రివర్స్ పొజిషన్ లెటర్ కనుక్కోవాలి. R రివర్స్ పొజిషన్ లెటర్ = 27 – 18 = 9. 9వ అక్షరం I. కాబట్టి R రివర్స్ పొజిషన్ లెటర్ I. 'R' రివర్స్ పొజిషన్ లెటర్ 'I' అయితే 'I' రివర్స్ పొజిషన్ లెటర్ 'R' అవుతుంది.

ఈ లెటర్ సిరీస్‌లో అక్షరాల మధ్య వ్యత్యా సం స్వల్పంగా ఉంటే డైరెక్ట్‌గా సమాధానం గుర్తించవచ్చు. కాని అక్షరాల మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉన్నప్పుడు, ఆ అక్షరాల స్థాన విలు వలు రాయాలి. అది ఒక నంబర్ సిరీస్ అవు తుంది. దాని ఆధారంగా చివర వచ్చే నంబర్ కనుక్కొని దాని స్థాన విలువను బట్టి కావాల్సిన అక్షరాన్ని కనుక్కోవాలి.

ఉదాహరణలు

1. N, P, R, T, V, ———

పై సిరీస్‌లో ప్రతి అక్షరం తర్వాత ఒక అక్షరం మినహాయిస్తూ తర్వాత అక్షరాలు ఉన్నాయి. N తర్వాత 'O' మినహాయించి 'P' వస్తుంది. అదే విధంగా 'V' తర్వాత 'W' మినహాయించి 'X' రావాలి.

∴ సమాధానం 'X'

2. A, E, I, ——, U

ఇందులో ఇంగ్లిష్‌లోని అచ్చులు వరుసగా ఉన్నాయి. మధ్య ఖాళీలో 'O' రావాలి.

∴ సమాధానం 'O'

3. W, V, T, S, Q, P, N, M, ——, ——

(సీబీఐ 1996)

ఎ) I, J బి) J, I

సి) J, K డి) K, J

ఈ అక్షరాలను వాటి స్థాన విలువల ప్రకారం రాస్తే..... 23, 22, 20, 19, 17, 16, 14, 13, ——, ——— అనే నంబర్ సిరీస్ ఏర్పడింది. ఈ సిరీస్ క్రమంగా 1, 2, 1, 2, ... చొప్పున తగ్గుతుంది.

చివరిసారి 14 నుంచి 13కు '1' తగ్గింది. ఆ తర్వాత 2, 1లు తగ్గాలి.

∴ 13 – 2 = 11

11 – 1 = 10

∴ 11వ అక్షరం K; 10వ అక్షరం J

సమాధానం K, J

4. Z, X, V, T, R, ——, ——

(ఎండోమెంట్ ఆఫీసర్ 2008)

ఎ) O, K బి) N, M

సి) P, N డి) M, N

పై సిరీస్‌లో అక్షరాలు రివర్స్ ఆర్డర్‌లో ఒకటి వదిలి మరొకటి వచ్చాయి. కాబట్టి తర్వాత P, Nలు రావాలి.

∴ సమాధానం (c) P, N

5. AZ, CX, FU, ——

(సివిల్ సర్వీసెస్ 1996)

ఎ) JQ బి) KP

సి) JR డి) IV

ఈ సిరీస్‌లోని అక్షరాలను వాటి స్థాన విలువల ప్రకారం రాస్తే

1,26, 3,24, 6,21, ——

ఇందులో మొదటి సంఖ్యలో 1, 3, 6, ——లు వరుసగా 2, 3 చొప్పున పెరిగాయి. తర్వాత '4' పెరగాలి. అంటే 6 + 4 = 10 రావాలి.

రెండో సంఖ్యలు 26, 24, 21లు వరుసగా 2, 3ల చొప్పున తగ్గాయి. తర్వాత '4' తగ్గాలి. అంటే 21 – 4 = 17 రావాలి.

అంటే తర్వాత ఖాళీలో వరుసగా 10వ, 17వ అక్షరాలైన JQలు రావాలి.

∴ సమాధానం : JQ

6. POQ, SRT, VUW, ——

(సివిల్ సర్వీసెస్ 1997)

ఎ) XYZ బి) XZY

సి) YXZ డి) YZX

పై సిరీస్‌లో ప్రతి సమూహంలో మూడు అక్షరాలు ఉన్నాయి. వీటిని స్థాన విలువల ప్రకారం రాస్తే

16, 15, 17 ; 19, 18, 20 ; 22, 21, 23, ——

పై నంబర్ సిరీస్‌లో ఈ గ్రూపుల్లోని మొదటి సంఖ్య 3 చొప్పున పెరిగింది. తర్వాత 22 + 3 = 25

రావాలి. ప్రతి గ్రూపులోని రెండో, మూడో సంఖ్యలు వరుసగా –1, +2 చొప్పున మారాయి.

25 – 1 = 24 ; 24 + 2 = 26

అంటే తర్వాత ఖాళీలో 25, 24, 26వ అక్షరాలైన YXZ రావాలి.

∴ సమాధానం 'YXZ'

7. B, I, P, W, D, K, ——

(నాన్ గెజిటెడ్ 2005)

ఎ) P బి) K సి) R డి) Z

అక్షరాలను స్థాన విలువల ప్రకారం రాస్తే

2, 9, 16, 23, 4, 11, ——

సిరీస్ ప్రతి సందర్భంలో '7' చొప్పున పెరిగింది. 2 + 7 = 9 ఇదే విధంగా 23 + 7 = 30 అవుతుంది. కాని ఇంగ్లిష్‌లో 26 అక్షరాలు మాత్రమే ఉన్నాయి. 26 కంటే పెద్ద సంఖ్య వస్తే ఆ సంఖ్య నుంచి 26ను తీసివేయాలి. ఇక్కడ 30 – 26 = 4. 4వ అక్షరం 'D'

4 + 7 = 11. చివరి అక్షరం 11 + 7 = 18వ అక్షరం 'R' రావాలి.

∴ సమాధానం 'R'

8. G, I, J, J, L, M, M, O, P, P, ——

(గెజిటెడ్ 2006)

ఎ) O బి) P సి) R డి) S

పై లెటర్ సిరీస్‌ను నంబర్ సిరీస్‌లోకి మారిస్తే 7, 9, 10, 10, 12, 13, 13, 15, 16, 16, —

పై సిరీస్ 2, 1, 0, 2, 1, 0, ... చొప్పున పెరుగుతుంది. ఇప్పుడు 2 పెరగాలి 16 + 2 = 18వ అక్షరం 'R' రావాలి.

∴ సమాధానం 'R'

9. A, F, K, ——

(ఎ.ఇ.ఇ. 2008)

ఎ) P బి) Q సి) R డి) S

పై సిరీస్ క్రమంగా 5 స్థానాలు ముందుకు జరిగింది.

11 (K) + 5 = 16

16వ అక్షరం 'P'

∴ సమాధానం 'P'

ప్రాక్టీస్ బిట్స్

1. DIL, GLO, JOR, ——

(గ్రూప్–1 ప్రిలిమ్స్ 2008)

ఎ) XAD బి) GJM

2. సి) MRU డి) PSV

$\frac{C}{G}, \frac{M}{R}, \frac{D}{J}, \frac{O}{?}$

(గ్రూప్–1 బ్యాక్‌లాగ్ 2002)

ఎ) V బి) S సి) T డి) M

3. A, D, H, M, ——, ——

(గ్రూప్–1 1991)

ఎ) O, T బి) N, S

సి) S, Z డి) U, Y

4. D, J, P, V, B, H, ——

(గ్రూప్–2 2005)

ఎ) N బి) Q సి) K డి) S

5. C, G, L, R, ——

ఎ) U బి) S సి) Y డి) Z

6. MN, LO, KP, ——

ఎ) RS బి) JQ

సి) IJ డి) QR

7. BAT, DCV, FEX, ——

ఎ) HGI బి) HGZ

సి) HIJ డి) HGY

సమాధానాలు

1	సి	2	ఎ	3	సి	4	ఎ
5	సి	6	బి	7	బి		